గంటి రమాదేవి

# ఆ ఉత్తరం

"ఆచారం ఆచారం అన్నంటొల్లూ అంటే పెద్ద చెరువు కుక్క ముట్టుకుంది అన్నాట్ట. అక్షంతలు అయిపోతే బియ్యం తీసుకొచ్చి పసుపు రాయవయ్యా! సన్నెకల్లులేకపోతే పెళ్ళి అవదా"

పెండ్లి చేయించవచ్చిన పురోహితుడు శిష్యుడు మీద విసుక్కుంటున్నాడు.

బియ్యంలో పసుపు కలిపి తీసుకువచ్చాడు పురోహితుడి శిష్యుడు శిష్యుడితో ఏదో మాట్లాడుతూనే పెళ్ళి తంతు జరిపిస్తున్నాడు పురోహితుడు మంత్రాలలో శిష్యుడు అందుకుంటున్నాడు మధ్య మధ్య త్రిమూర్తికి రాధకు పెళ్ళి!

గంట అయింది పెళ్ళి తంతు మొదలయి చిరాగ్గావుంది త్రిమూర్తికి క్రీగంటితో రాధను చూశాడు

ఉన్న అందం కాస్తాపోతుంది. పెళ్ళి అలంకారాలతో చాలా మందికి. దానికి తోడు పెళ్ళి తతంగాలతో అలసిపోయి, నీరసించి, బాగా కనపడరు పెళ్ళికూతుళ్ళు. ఈ పెళ్ళి అలంకారాలు, దృష్టి తగలకుండానేమో!

పెళ్ళి పందిట్లో జనం ఎవరి గొడవలో వాళ్ళున్నారు. కొందరు పెళ్ళి వ్యవహారం చూస్తున్నట్టున్నారు, కాని వాళ్ళ మనసులు ఎక్కడోవున్నాయి

"భజంత్రీలు" అరిచాడు పురోహితుడు అరిగిపోయిన పాత రికార్డులా ఒక కృతి అందుకున్నారు సన్నాయి వాళ్ళు. "సామజ వరగమనా"

"వెతకి వెతకి వంటలక్క నుతెస్తే తోటకూరకు ఎసరు బెట్టిందట... ఎక్కడ నుంచి పట్టుకు వచ్చారా వీళ్ళని భజంత్రీలు అంటే బాకా పడతారు," మండిపడాడు పురోహితుడు

ముహూర్తం సమీపిస్తోంది భజంత్రీలు మోగుతున్నాయి మనిషి మనిషికి ఒకోలా పెళ్ళిలో

పిల్లలకు తిండిమీద. పెద్దలకు ఆడంబరంగా బటలు కట్టుకు తిరగడం మీద, అడబడుచులకు కట్నాలమీద, అత్తగారికి ఆనవాయితీలమీద, పిల్ల తండ్రికి బరువు దింపుకోడం మీద. పెళ్ళి చేసుకునే వాళ్ళకు ఒకళ్ళమీద ఒకళ్ళకు.

సందడిగావుంది పెళ్ళి మండపంమీద మామిడి ఆకులు కొబ్బరి ఆకులు తప్పించుకుని, సిరీస్ బల్బుల తీగను పక్కకునెట్టి అక్షంతలు పంచి పెట్టడానికి వెళ్ళాడు చిన్న పురోహితుడు.

మంగళ సూత్రధారణ పూర్తి అయింది

గంట కొట్టగానే క్లాసురూములో నుంచి వెళ్ళినట్టు కొందరు వెళ్ళిపోయారు ఖాళీఅయినస్థల లో వెనుకనున్న వాళ్ళు ముందరకొచ్చారు

త్రిమూర్తి ఎంతో తృప్తిగావుంది ఈ క్షణం నుంచి ఈ రాధ తనది ఆమె అందంపై సర్వాధికారాలు తనవి ఇక జీవితంలో కోరుకునేవి ఏవీ లేవని అనిపిస్తోంది. తనకా వుద్యోగ సమస్యలేదు. తన వ్యాపారం చక్కగాసాగుతోంది మామగారు బాగా వున్నవాడే రాధ అందంలో అందరిలో పై మెట్టే

బహుమానాలు చదివించడం మొదలయింది.

పోస్టుమేన్ గ్రీటింగు టెలిగ్రాముల ఒక కట్ట ఇచ్చాడు ప్రక్కగా నిలబడ్డాడు.

"పెళ్ళికొడుకుగారికి రిజిష్టర్డ్ లెటర్ వుందండి" అన్నాడు

"గ్రీటింగ్స్ కవరులో పెట్టి పంపారేమో!" ఎవరో అన్నారు

"గిఫ్ట్ చెక్ అయివుండాలి" ఇంకొకళ్ళన్నారు.

త్రిమూర్తి సంతకం చేసి ఆ రిజిస్టర్డు ఉత్తరం గ్రీటింగ్స్‌తోబాటు పక్కన పెట్టాడు. అది విప్పి చదవాలని ఆతృత ఇంతమంది ముందు అది చెయ్యడం ఇష్టంలేక వూరుకున్నాడు

"అయ్యా! తదుపరి కార్యక్రమం..."

రాధ తండ్రిని అడిగాడు పురోహితుడు రాధ తండ్రి ఆపునన్నట్టు తల త్రిప్పాడు

"వెంట్రుకలున్నమ్మ ఏ కొప్పయినా పెడుతుంది ముహూర్తాలు లేనప్పుడు వున్న ముహూర్తంలోనే ఆ అడ్డంకి కూడా తీర్చేస్తే...శుభం... ఈ చదివింపుల కార్యక్రమం అయిపోతే లోపల ఇంకా వ్యవహారం వుంది" అన్నాడాయన

త్రిమూర్తి. రాధ పీటలమీదనుంచి లేచారు. జల జల తలంబ్రాలు కిందకి రాలాయి చేయి, చేయి పట్టుకుని లోపలకు నడిచారు

"మన ఆర్య సంప్రదాయం ప్రకారం సప్తపది తర్వాత సన్నెకల్లుమీద వధువుచేత కాలు పెట్టించాలి.. ఏదీ పెండ్లికుమార్తె తల్లి...ఆఁ.. ఈ మంత్రాలు చదువమ్మా ... దీని భావమేమిటంటే, క్రొత్తగా పెళ్ళయిన తన కూతురికి ఈ సన్నెకల్లు రాయిలాగా సుఖ సంతోషాలలోను, దుఃఖ, మనస్తాపాలలోను మనసు గట్టి చేసుకోమని దుర్మార్గులెవరైనా నీకు చెడు చేయదలిస్తే ఈ రాయిలా వాడికి తాకమని..." పురోహితుడు వివరిస్తున్నాడు. చిన్న పురోహితుడు కనపడలేదు గాడి పొయ్యిదగ్గిర వూదుకుంటూ కాఫీ తాగుతున్నాడు

"సిగ్గూ శరమూ లేనమ్మ మొగుడి పెళ్ళి పేరంటానికి వెళ్ళి గోడ చాటునుండి కట్నం చదివించిందట... పెళ్ళిచేయడానికి వచ్చినవాడవి. పెళ్ళి వారితో నువ్వు వ్యవహారం చేస్తున్నావా..." అని యాడీం చేశాడు నిమిషానికో సామెత చెపుతూ. పెళ్ళి జరిపిస్తూంటే ఎంటర్‌టేన్‌మెంటుగా వుంది త్రిమూర్తికి

గాడి పొయ్యి దగ్గర వంటలు జరుగుతున్నాయి.

**త్రిమూర్తికి పెళ్ళి అని నాలుగు రోజులక్రితమే తెలిసింది 'నిన్ కంపూప్' అనే పేరుతో నాలుగు లైన్లు వ్రాసి పడేసింది. అంటే చవట, అవివేకి అని అర్థం....ఆ అర్థం వ్రాసిన తనకి కాదు వర్తించేది, ఆమాట త్రిమూర్తికి.**

బాణీ ఎత్తున సాగిన నూనెలో బూరెలు వేగుతున్నాయి.

"పొద్దున్న మూడు గంటలకు వచ్చాము కదా. కొంచెం నీరసంగా వుంటేను..." చిన పురోహితుడు పళ్ళు నములుతున్నాడు

"ఆ ముల తుంగ మోదు నాయుడు తులాభారం తూగితే, రంతల తిమ్మక్క వంటయాల భారం తూగిందట...నేను ఇక్కడేం చేస్తున్నాను. వెనుకటికి నిలాటివాడే "నా పెళ్ళి సగమయిందన్నాట్ట ఎల్లాగరా అంటే నేను పెళ్ళికి సిద్ధం, మిగిలిన సగానికి పెళ్ళికూతుర్ని తీసుకురండి అన్నాట్ట..."

పురోహితుడన్న మాటలకు అందరూ నవ్వారు త్రిమూర్తికి ఈ సామెతల పురోహితుడి మాటలు వింటే నవ్వు వస్తోంది

మర్చిపోయిన రజిష్టర్డు పుత్తరం గుర్తుకొచ్చింది పురోహితుడు తన పని పూర్తిచేసుకుని వెళ్ళిపోతూ "సాయంత్రానికి వస్తాను. ఏండానికి పూళ్ళులేవు కాని...ఎత్తుక తినడానికి తక్కువేం లేవు...అవతల టోలెడు పనులు...వరే! విసినాధం...నడురా..." అన్నాడు. పురోహితుని మాటలు తలుచుకుంటూ నవ్వుకుంటూ ఉత్తరం తెరిచాడు చదివాడు త్రిమూర్తి

ఆ మొహం లో నవ్వు ఒక్కసారి ఆరిపోయింది

మొహంలో రక్తపు చుక్కలేదు

దానిలో ఇలా రాసివుంది

"ఉదే ఈక్ యువర్ వస్టేనెట్...బెస్ట్ ఆఫ్ లక్...నోబడీ నోస్ ఓచ్ నెక్స్ట్ ఫర్ రాధా...

—సిన్ కంఫూప్...

* * *

సాయంత్రం అయింది యంత్రంలా చెప్పినవన్నీ చేస్తున్నాడు త్రిమూర్తి గంటలా మోగుతోంది క్షణం క్షణం "ఆ వుత్తరం"లోని విషయం...నోబడీ నోస్ విచ్ నెక్స్ట్ ఫర్ రాధా...

—సిన్ కంఫూప్

ఎవడీ సిన్ కంఫూప్? ఆ మనిషి పేరా? సిక్ నేమా?...

పురోహితుడు మాటల మధ్య సామెతలు చెబుతూనే వున్నాడు అలవాటుగా. బెరుకుపోయి రాధ ఫ్రీగా మూవ్ అవుతోంది త్రిమూర్తితో. కలలో లాగా జరిగిపోతున్నాయి కార్యక్రమాలన్నీ త్రిమూర్తికి...ముహూర్తం సమీపించింది.

* * *

శబ్దం చేస్తూ ఫేన్ తిరుగుతూవుంది త్రిమూర్తి మనసు గందరగోళంగా వుంది. టేబులుపై పళ్ళు ఫలహారాలు. పాలు. ఒక జగ్గులో మంచినీళ్ళు. మందానికి అలంకరణలూ. ఇవేమీ గమనించడం



లేదు. త్రిమూర్తి ... ఈ సమస్యను ఎలా టాకిల్ చెయ్యాలి అని ఆలోచిస్తున్నాడు "ఆ ఉత్తరం" ముల్లులా పొడుస్తోంది ఆలోచన స్ఫురించింది తాత్కాలికంగా మనసు కుదట పడింది.

* * *

లంచ్ బేక్ లో బయటికి వచ్చింది కమల త్రిమూర్తికి రాసిన రిజిష్టర్డు వుత్తరం తాలూకు ఎకనాలెజ్ మెంటు వచ్చింది.

త్రిమూర్తికి పెళ్ళి అని నాలుగు రోజుల క్రితమే తెలిసింది "సిన్ కంపూప్" అనే పేరుతో నాలుగు లైన్లు వ్రాసి పడేసింది. "సిన్ కంపూప్" అంటే చవట. అవివేకి అని అర్థం...ఆ అర్థం వ్రాసిన తనకి కాదు వర్తించేది. త్రిమూర్తికి, ఆమాట వర్తిస్తుంది.

మౌంట్ ఎట్నాలాగా భగ్గుమంది ఆమె మనసు.

త్రిమూర్తే కనుక అలా చేసి వుండకపోతే, తానీ రోజు ఉద్యోగం చేసే అవసరమే వుండేది కాదు

* * *

"నేను కాలేజీకి వచ్చింది చదువుకోసమే! కాలక్షేపానికి కాదు! ఏ నవలో, సినిమానో చూసి దాంట్లో హీరోతో సమంగా తన్ను తానూ హించుకుని అనవసర వ్యథపడి, ఇంకోళ్ళను వ్యథ పెడతారు. మీలాంటి వాళ్ళు. ఐ హేవ్ నో ఓపీనియన్ అన్ యూ..."

త్రిమూర్తి. కమలని దొంగ సిరుగుడుగా కొంత తన భావాన్ని చెప్పి, "నా మీద మీ అభిప్రాయం" అని అడిగినప్పుడు, లభించిన జవాబు అది.

త్రిమూర్తి అంత తేలికగా వదిలేరకం గాదు. సామ దండోపాయాలు ఉపయోగించాలనుకున్నాడు సామ ఉపాయం పూర్తయింది దానోపాయం వల్ల లాభం లేదు దండోపాయం ఉపయోగించుకోవాలనుకున్నాడు.

"కావాలంటే నా రక్తంతో రాశిస్తాను, నా నరాలతో వీణను చేసి 'కమలా','కమలా' అంటూ పాడతాను నువ్వు కాదంటే నిన్ను చంపి నేను" త్రిమూర్తి మాటలు వినకుండానే కమల వెళ్ళి పోయింది సమాధానం ఇవ్వలేదు. ఆమె భయపడలేదు. కొద్ది దూరంలో నిలబడి ఆశ్చర్యంగా చూస్తూ వున్నారు కమల స్నేహితులు

త్రిమూర్తి కమలను మనస్ఫూర్తిగా ప్రేమించాననుకున్నాడు కమల ఆకర్షణకు గురై తన కోరికను బయట పెట్టిన వాడు త్రిమూర్తి ఒక్కడే

* * *

పరీక్షలకు ఇంకా మూడు నెలలే వున్నాయి. హఠాత్తుగా కమల కాలేజీకి రావడం మానేసింది త్రిమూర్తికి తెలిసింది కమల పెళ్ళి అని హతాశుడయ్యాడు. పెళ్ళి ఎప్పుడు జరుగుతుందో, ఎక్కడ జరుగుతుందో తెలుసుకున్నాడు ఒక ఉత్తరం రాశాడు. "అయ్యా! కమలను పెళ్ళి చేసుకునే అదృష్టానికి నోచుకున్న పెళ్ళికొడుకు గారూ! అందమైన కమలను తిరస్కరించిన దురదృష్టవంతుడిని నేను. నాకు ఇప్పుడు ఆనందంగా వుంది. విచారంగా వుంది. నా దురదృష్టానికి ఆనందంగా వుంది. మీ అదృష్టానికి విచారంగా వుంది. ఏటివంక లెవరు తీరుసారు? కుక్కతోక ఎవరు చక్కచేస్తారు అర్థమయిందనుకుంటా..." వ. రామనాధ ...

ఆ ఉత్తరం సమయానికి చేరింది పెళ్ళిఆగి పోవాలన్నాడు పెళ్ళికొడుకు

"ఎవడో వల్లకాట్లో రామనాధం రాసిన ఆ ఉత్తరం పట్టుకుని, స్థిరపరచుకున్న పెళ్ళివద్దంటావా?" నిలతీశారు కమల తండ్రి.

"ఈ పెళ్ళి నిశ్చయంకాకముందు, మీరూ అంతే కదా! ఏటివంక లెవరు తీరుస్తారు?" అని పనికట్టుకుని ఎవరు రాస్తారండీ? మిమ్మల్ని నమ్మి పెళ్ళికొప్పుకున్నప్పుడు, విడిచినమ్మ పెళ్ళిమానుకోకూడదా? నేను మగాడిని... కుక్కతోకలు. నక్కతోకలు సరిచేసుకునే అవసరం నాకు లేదు" పెళ్ళికొడుకు వెళ్ళిపోతూ అన్నమాటలవి.

ఆ ఉత్తరంలో దస్తూరి గుర్తించింది కమల. అంతకుముందు త్రిమూర్తి అవాకుల ఉత్తరాలు రెండు మూడు వున్నాయి

"నేను మగాణ్ణి. కుక్కతోక వంకర తీయవలసిన అవసరం నాకులేదు" పెళ్ళికొడుకు మాటలు తలచుకుని అనుకుంది. "మా వంకరలు వేలెత్తి చూపడానికే... "ఏవూరే ఏతమా అంటే దూవూరె దూలమా" అన్నట్టు ఒకడు ఏదో రాయడం. ఇంకోడు నమ్మడం... మగాళ్ళు! వర్ధిల్లండి! అనుకుంది కమల

ఆలోచనలలో తేరుకుని వులిక్కిపడిందికమల.

"అరె! ఎంత పొరపాటయింది. ఆకోణంలో నుండి ఆ విషయం ఆలోచించనేలేదు. ఎవరో ముక్కూ మొగం తెలిని అమ్మాయి బ్రతుకుపాడు చేయడానికి తనెవరు?

వెంటనే కలం కాగితం తీసుకుని రాయడం మొదలుపెట్టింది.

* * *

యుద్ధరంగంలో ఒకోసారి డిఫెన్సు ఒకోసారి అఫెన్సు లాభిస్తాయి. అదే




## రేషన్

"టైం ఇంకా తొమ్మిదయినా కాలేదు ఏదడిగినా లేదంటావేం?" అన్నాడు సర్వర్ తో హోటల్ కొచ్చిన కుటుంబరావు

"అతను నిన్నటిదాకా రేషన్ షాపులో పనిచేసే వాడులెండి" అన్నాడు ప్రొప్రయిటర్ గణేష్ జోక్యం చేసుకుని

—సి హెచ్. లక్ష్మిప్రియ (నందిగామ)

ఎలా ?




—మల్లిక్



## లంచం

"మీ బంట్రోతు పత్తి లంచగొండి. అయిదు రూపాయలిస్తేనేగాని లోపలికి వదలనన్నాడు" ఫిర్యాదు చేశాడు కైలాసం.

"మీరు తక్షణం బయటకు వెళ్ళొచ్చు ఆఫ్టరాల్ బంట్రోతుకి అయిదు రూపాయలివ్వ లేని వారు నాతో మాట్లాడి ఏం ప్రయోజనం?" అన్నాడు తాహసిల్దారు తారకరావు

—గుమ్మా నిత్యకల్యాణమ్మ (జబల్‌పూర్)

టాకిటెకల్ ప్లానింగ్...త్రిమూర్తి ఆస్త్రాలజీ ఉపయోగించాలనుకున్నాడు

మౌనంగా కూర్చున్న రాధవైపు నడిచాడు

"రాధా! ఈరోజు నువ్వూ, నేనూ వేద మంత్రాల మధ్య ఒకటయ్యాం. ఈ మంత్రాలలో ఇంత అర్థం వున్నదని నాకు తెలీదు సన్నికల్లు మీద నీ పాదంమోపి, మంత్రాలకు అర్థం చెపుతూ వుంటే, అరికంగా నాకు కూడా ఎందుకు చెయ్య లేదా అని అనిపించింది. ఐ మీన్...నా అంటే మా మగాళ్ళకు. 'ఎవరైనా నీకు చెడు చేయ దలిస్తే ఈ రాయిలా వాడి ఎదను తొక్కు' అనికదా భావం

నా కాలేజీ లైఫ్‌లో నేను చదువుకన్నా కూడా రొమాన్సుకు ఎక్కువ ప్రిఫరెన్సు ఇచ్చాను. సిగ్గు విడిచి నీకు చెపుతున్నాను. నాకు ఇద్దరు ముగ్గురతో...'

త్రిమూర్తి చెపుతున్నాడు, తన వూహకు రెక్కలు పుట్టించి

పూర్తిగా నరేంద్రరయిపోయినట్టు మాటాడాడు.

శ్రద్ధగా వింటోంది రాధ.

ముఖంలో ఏ భావమూ లేదు

"నా కథంతా పూర్తిగా చెప్పాను. ఈరోజు నుంచి నీ గురించి నాకు, నా గురించి నీకు పూర్తిగా తెలియాలి పెళ్ళికిముందు నీకు కూడా–ఎవరితోనైనా వ్యవహారం..."

రాధ పెద్ద కళ్ళు ఆశ్చర్యంగా చూశాయి స్థాణువులా అయిపోయింది

త్రిమూర్తి ఆ అమాయకమయిన కళ్ళలో అనుమానించతగినది ఏదీ కనపడలేదు మరి 'ఆ ఉత్తరం!' సిన్‌సింపూవ్ ఎనికట్టుకుని ఎందుకు రాస్తాడు?

రాధని కంగారుపెట్టకూడదు నెమ్మదిగా రహస్యం లాగాలి

"బాగా ఆలోచించి చెప్పు రాధా! నీ గత చరిత్ర ఏదైనా నాకు ఫర్వాలేదు మన నిష్కల్మష మైన మనసులు కలిసేదాక నీకు నేను దూరంగా వుంటా..."

దూరంగా కుర్చీలో పడుకున్న త్రిమూర్తిని చూసి తల తిప్పుకుంది రాధ

ఆ రాత్రి గడిచింది. తెల్లవారింది.

రెండో రోజు రాత్రి రాధ ఏమీ మాట్లాడలేదు మౌనంగా కన్నీరు కార్చడం తప్ప. మూడోరోజు కూడా మాట్లాడకపోయేసరికి త్రిమూర్తిలో సహనం నశించింది. "రాధా! నీకు రెండురోజులు టైము ఇచ్చాను. నాకు నీ గురించి ఏమి తెలీదనుకోకు. ఇదిగో నాకు పెళ్ళిరోజు వచ్చిన ఉత్తరం డసీన్ విచ్ నైట్ టు యూ?...(ఇది నీకెన్నో రాత్రి?) నెమ్మదిగా మొదలుపెట్టిన త్రిమూర్తి చివరలో ఆవేశంతో అరిచాడు.

రాధనుండి ఏ జవాబూ రాలేదు

"ఈ రోజు ఆఖరి రోజు. రేపు నీ నేరం ఒప్పుకోకపోతే... నిన్ను వదిలిపెట్టడం కన్న గత్యంతరం లేదు"

ఆ అవసరం రాలేదు త్రిమూర్తికి కమల రాసిన మరో ఉత్తరం రిజిష్టరు పోస్టులోమర్నాడు అందుకున్నాడు త్రిమూర్తి

"నువ్వు రాసిన ఉత్తరం వల్ల నేను ఇల్లాలి నయే అవకాశం కోల్పోయి ఒక గవర్నమెంటు ఆఫీసులో గుమాస్తాగా మిగిలాను నా పెళ్ళి ఎప్పుడు ఎక్కడ జరుగుతుందో నువ్వు తెలుసుకుని చేయవలసినది చేశావు. తొందరపాటులో నేను అదే చేశాను తప్పు తెలుసుకున్నాను. మరచిపోయాను నువ్వు మగాడివి కదూ! నీకేం నష్టంలేదు ఆ అమ్మాయే కదా బాధపడేది... అందుకే ఈ ఉత్తరం రాస్తున్నాను. మగాడా! వర్ధిల్లు!

ఇట్లు–నేనెవరో నీకు తెలుసు"

మబ్బులు వీడిన ఆకాశంలా నిర్మలంగా వుంది త్రిమూర్తి మనస్సు ఆ ఉత్తరం చదివిన తర్వాత. ఆ రెండు ఉత్తరాలు రాధకు చూపించాడు హాయిగా వూపిరి పీల్చుకుంది రాధ.

* * *

హాయిగా వూపిరి పీల్చుకున్న రాధ వూరుకోలేదు నాలుగోరోజు త్రిమూర్తి వెళ్ళిపోతాడనగా తన గదిలో కూర్చుని ఉత్తరం రాసుకుంటోంది.

"ప్రియమైన గుణా! నాకో పెద్ద గండం గడిచింది. నా పెళ్ళినాడే ఎవరో సిన్‌సింపూవ్‌ట. మా ఆయనకు ఉత్తరం రాశారు. మన సంగతి పూర్తిగా తెలిసినట్టే రాశారు. నన్ను నిలదీసి అడుగుతూ వుంటే భయం వేసింది. మూడు రోజులు తన గురించి చెపుతూ నా సంగతి చెప్పమన్నప్పుడు, నిజంగా నరకయాతన అనుభవించాను. పెళ్ళి అయినా నీ ముద్దులు ఎప్పుడూ కోరుకునే...రాధ"

* * *

టూటైర్‌లో తృప్తిగా నిద్రపోతున్నాడు త్రిమూర్తి

పోస్టలు డిపార్టుమెంటు వారి పేద రంగులో వున్న సంచిలో అదే రైలులో ప్రయాణం చేస్తోంది రాధ రాసిన "ఆ ఉత్తరం"

చింత —మల్లిక్

